# ప్రతి ఒక్కరిలో జవాబుదారీతనం

## ఇదే ప్రజావాణి లక్ష్యం



సమావేశానికి హాజరైన అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.వెంకటేశం

గుంటూరు అర్బన్, మే 27 (మేజర్‌న్యూస్): ప్రజా సమస్యలపై నేరుగా కలెక్టర్ కార్యాలయానికి రానవసరం లేదని, ప్రజావాణి పేరుతో నూతన కార్యక్రమం రూపొందించినట్టు జిల్లా కలెక్టర్ బి.వెంకటేశం అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయాలు అన్ని ప్రభుత్వ శాఖల అధికారు లతో, ఇ.సేవా సిబ్బంది, ఆర్‌ఎస్‌డిపి సెంటర్ల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి ప్రతి మండలంలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలోని ఇసేవా, సెంటర్లు రూంల్ సర్వీసు డెవలప్‌మెంటు పాయింట్ల ద్వారా అర్జీలు అందజేయాలని కోరారు. ఈ రెండు కేంద్రాలలో ఉన్న సిబ్బంది వచ్చిన దర ఖాస్తులు పరిశీలించి, ఏశాఖకు చెందితే ఆశాఖకు ప్రతిరోజు వచ్చిన వాటిని అందజేశారు. అదే సమయంలో ప్రతి దరఖాసుదారుకు ఈసెంటర్లలో ఇరవై రూపాయలు చెల్లించి రశీదు పొందవలసి ఉం టుందన్నారు. ఇసేవా, ఆర్ ఎస్‌డిపి సెంటర్ల సిబ్బంది ప్రజల వద్ద నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తులను వెబ్‌సెట్‌లో ఉంచుతారన్నారు. అంగవైకల్యం, వితంతువులకు ఎలాంటి ఛార్జి వసూలు చేయరని అన్నారు. దీని వలన మానవత దక్పదంతో జవాబుదారి తనంతో పనిచేసే అధికారులకు నెలాఖరుకు ఎవరు ఎన్ని సమస్యలకు సత్వరమే పరిష్కారం ఇవ్వగలిగారో పరిశీలించి వారిలో ముగ్గురు అధికారులకు ప్రోత్సాహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి అధికారికి ఐదువేలు, రెండవ అధికారికి మూడు వేలు, మూడవ అధికారికి రెండు వేల రూపాయలు ప్రోత్సాహం అందజేయటం జరుగుతుందన్నారు. ఈ విధా నం విజయవంతం అయి తే దేశంలోనే మంచి పేరు వస్తుందన్నారు. అధికారులందరూ చిత్తశుద్ధితో దీన్ని విజయవంతం చేసేందుకు కషి చేయాలని కలెక్టర్ కోరారు.

## అధికారుల పనివిధానంతో శాఖలకు మార్కింగ్

ప్రభుత్వ కార్యాలయాలకు అధికారుల పనితీరును బట్టి గ్రేడింగ్ విధానం అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. వెంకటేశం అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారుల నుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కార్యాలయానికి సంబంధించి రికార్డులన్నీ క్రమపద్ధతిలో అమలు చేయాలని కోరారు. ఏ సమయంలోనైనా ఫైళ్ళకు సంబంధించిన సమాచారం అడిగితే ఠక్కున చెప్పే విధంగా ఉండాలని, అంత బాధ్యతగా పనిచేయాలని హెచ్చరించారు. 35 శాతం మార్కులు వచ్చిన శాఖకు రెడ్‌మార్కు, 35 నుండి 75 శాతం మార్కులు సాధించిన వారికి వైట్ మార్కు, 75 శాతం పైన సాధించినశాఖకు గ్రీన్ మార్కు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదంతా అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ విధానం వలన పని సులభతరమవుతుందని, ఖచ్చితమైన సమాచారం మన దగ్గర ఉంటుందని అన్నారు. రికార్డులను సక్రమంగా భద్రపరచాలన్నారు. కార్యక్రమంలో డి.ఆర్.ఓ. జి.జోషిబాబు, జడ్.పి. సి.ఇ.ఓ. పి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.